సాక్షి
రాజన్న సిరిసిల్ల

శనివారం ● 28 ● జనవరి ● 2023



ఎస్పీకి అభినందనలు

సిరిసిల్ల: ఎస్పీ అఖిల్ మహాజన్‌ను టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కలిశారు.



గిరిజనులను అడ్డుకోవద్దు

చందుర్తి(వేములవాడ): గిరిజనులు సాగుచేసుకుంటున్న భూముల్లోకి రాకుండా అడ్డుకోవద్దని సీపీఐ నాయకులు కోరారు.

గరిష్ఠం/కనిష్ఠం
31.0/16.0

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. జిల్లాలో వర్షం కురిసే అవకాశం లేదు. గాలిలో తేమ అధికంగా ఉంటుంది. ఈదురుగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ప్రభుత్వ ఆస్పత్రి సేవలు వినియోగించుకోవాలి



రోగితో ఆస్పత్రి సూపరింటెండెంట్ మహేశ్‌రావు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో అత్యాధునిక ఇంప్లాట్స్ విధానంతో మూడు రోజుల్లో దంతాలు అమర్చినట్లు సూపరింటెండెంట్ రేగులపాటి మహేశ్‌రావు తెలిపారు. ఆస్పత్రిలో శుక్రవారం వివరాలు వెల్లడించారు. గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన గుజ్జుల విజయకు జీఎఫ్ ఇంప్లాంట్స్ సహకారంతో నోటిలోని దంతాల ఇంప్లాట్స్‌ను మూడు రోజుల్లో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఏరియా ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆస్పత్రి డెంటల్ వైద్యులు శివకుమార్, శేషకుమార్ తదితరులు ఉన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడరూరల్: మండలంలోని జయవరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. వేములవాడరూరల్ మండలం జయవరంలో రేణుక ఎల్లమ్మ ఆలయానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జయవరం చిన్న గ్రామమైన రూ.6 కోట్లతో మూలవాగుపై బ్రిడ్జి నిర్మించుకున్నామన్నారు. వాటర్‌ప్లాంట్ మంజూరైందన్నారు. గ్రామంలోని అన్ని కుల సంఘాలు కలిసి ఒక ఫంక్షన్‌హాల్ నిర్మించుకుంటే నిధులు తప్పకుండా మంజూరు చేస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

'పరీక్షా పే చర్చ'కు హాజరు



మోదీ లైవ్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న విద్యార్థులు, నాయకులు

వేములవాడఅర్బన్: పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ప్రధానమంత్రి మోదీ లైవ్‌ను వేములవాడలోని కృష్ణవేణి, హంసిని, శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో తిలకించారు. పిల్లలు చదువు విషయంలో ఒత్తిడికి గురికాకుండా మారుతున్న పోటీ ప్రపంచంలో టెక్నాలజీతో పోటీపడి ఒత్తిళ్లను జయించాలని మోదీ సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ రేగుల సంతోశ్‌బాబు తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ కూలీలకు శిక్షణ తరగతులు



గొల్లపల్లి రైతువేదికలో శిక్షణ ఇస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం సభ్యులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): గొల్లపల్లి రైతువేదికలో శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు వ్యవసాయం, మేకలు, గొర్రెలు, చేపల పెంపకం ద్వారా ఆదాయాభివృద్ధి చేసుకోవడంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. గొల్లపల్లి, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన ఉపాధిహామీ కూలీలు హాజరయ్యారు. 2018–19లో 100 రోజులు పూర్తిచేసి 45 ఏళ్లలోపు ఉన్న వారికి శిక్షణ ఇస్తున్నారు. డీపీఎం పద్మయ్య, ఏపీఎం మల్లేశం, సీసీ దేవేందర్, ట్రైనర్ అభినంద్, ప్రభాకర్, టీఏ గణేశ్, ఎఫ్ఏ చంద్రయ్య పాల్గొన్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రవేశాలు

సిరిసిల్లఅర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యా సమన్వయాధికారి జాక్విలిన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఈనెల 31 చివరి తేదీ కాగా.. మార్చి 5న పరీక్ష ఉంటుందని తెలిపారు.

నేతన్నల నిరీక్షణ !



- 'పవర్‌లూమ్స్ నడుపుతున్న ఇతను మామిడాల సమ్మయ్య(45). సిరిసిల్లలోని విద్యానగర్. 25 ఏళ్లుగా ఇదే పనిచేస్తున్నాడు. కులవృత్తితోనే సమ్మయ్య జీవనం సాగుతోంది. రోజూ 10 నుంచి 12 గంటలపాటు 8 పవర్‌లూమ్స్‌పై పాలిస్టర్ బట్టను ఉత్పత్తి చేస్తే వారానికి రూ.2వేలు వస్తాయి. అదే బతుకమ్మ చీరల బట్టను నడిపితే వారానికి రూ.2,800 వస్తాయి. సమ్మయ్య సంపాదన బట్టకు పొట్టకే సరిపోతుంది.' ఇది ఒక్క సమ్మయ్య పరిస్థితే కాదు. సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో శ్రమించే పాతిక వేల మంది కార్మికుల దుస్థితి.

- 'వర్కర్ టు ఓనర్' పథకంపై ఆశలు
- ఊసే లేని మార్గదర్శకాలు
- కార్మికుడు యజమాని అయ్యేదెప్పుడో?
- 2017లో సీఎం కేసీఆర్ శంకుస్థాపన
- రూ.374 కోట్లతో 88.03 ఎకరాల్లో వీవింగ్ పార్క్
- పూర్తికాని పనులు



పెద్దూరు శివారులో వీవర్స్ పార్క్ షెడ్లు

సిరిసిల్ల: ఆసాముల వద్ద పనిచేసే కార్మికులను యజమానులుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రతిపాదించింది. నేత కార్మికుడే యజమానిగా మారి సొంత సాంచాలపై పనిచేసి మెరుగైన ఉపాధి పొందేలా ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ ఆ పథకానికి మార్గదర్శకాలు జారీకాలేదు. ఐదేళ్లుగా సాంచాల మధ్య శ్రమించే నేతకార్మికులు ఇప్పటికీ అక్కడే పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన వర్కర్ టు ఓనర్ పథకం అమలుకాకపోవడంతో ఇప్పటికీ నేత కార్మికులుగానే కాలం వెల్లదీస్తున్నారు.



షెడ్డులో సెమీ ఆటోమేటిక్ లూమ్స్

ఇది మంత్రి కేటీఆర్ ఆలోచన

సిరిసిల్ల ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారక రామారావు సిరిసిల్లలో క్షేత్రస్థాయి పర్యటనలలో నేతకార్మికులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించారు. వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేగా ఉండగానే 2014 కంటే ముందు వర్కర్‌ను ఓనర్‌గా మార్చే పథకాన్ని రూపొందించారు. కానీ అనేక అవాంతరాలతో ఆ పథకం కార్యరూపం దాల్చలేదు. కేటీఆర్ మంత్రి అయ్యాక ఈ పథకం అమలుకు చర్యలు తీసుకున్నారు. సీఎం కేసీఆర్‌తో 2017 అక్టోబరు 11న శంకుస్థాపన చేయించారు. రూ.374 కోట్ల బడ్జెట్‌తో దేశంలోనే తొలిసారిగా వీవింగ్‌పార్క్‌కు శ్రీకారం చుట్టారు. ఐదేళ్లుగా వీవింగ్‌పార్క్ నిర్మాణంలోనే ఉండడంతో సిరిసిల్ల నేతన్నలు ఆ పథకం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

వీవింగ్ పార్క్ నిర్మాణం

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, మౌళిక వసతుల కల్పన సంస్థ(టీఎస్ఐఐసీ) ఆధ్వర్యంలో వీవింగ్ పార్క్ నిర్మాణమవుతోంది. మౌళిక వసతులు అయిన రోడ్లు, వీధిదీపాలు, మురికికాల్వలు, ప్రహరీ పనులు పూర్తయ్యాయి. ప్రయోగాత్మకంగా రెండు సెమీ ఆటోమేటిక్ లూమ్స్‌ను, మరో స్పన్‌వైండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. నాణ్యత, నవ్యతతో కూడిన వస్త్రాలను ఉత్పత్తి చేసే లూమ్స్‌ను ఏర్పాటు చేస్తారు. ఒకేసారి నాలుగు రంగుల నూలుతో అనేక డిజైన్లతో వస్త్రాన్ని ఉత్పత్తి చేసి ప్రపంచస్థాయిలో ఎగుమతి చేయాలని భావిస్తున్నారు. ఐదేళ్లుగా వీవింగ్ షెడ్ల నిర్మాణాలు సాగుతుండడంతో ఇంకా పనులు కొలిక్కిరాలేదు.

జారీ కాని మార్గదర్శకాలు

సిరిసిల్లలో 'వర్కర్ టు ఓనర్' పథకానికి ఇంకా స్పష్టమైన మార్గదర్శకాలు జారీకాలేదు. తొలి విడతగా 1,104 మంది పేదకార్మికులను ఎంపిక చేస్తామని ప్రకటించిన అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. ఒక్క కార్మికుడికి రెండు సెమీ ఆటోమేటిక్, మరో రెండు జకార్డ్ లూమ్స్‌ను, ఒక్క స్పన్ వైండింగ్ మిషన్ ఇస్తారు. ఒక్కో షెడ్డులో 96 లూమ్స్, 24 స్పన్‌వైండింగ్ మిషన్స్‌ను అమర్చుతారు. ఎంపిక విధానం ప్రకటించకపోవడంతో సిరిసిల్ల నేతన్నలు ఎవరికి అవకాశం దక్కుతుందోనని ఆశగా చూస్తున్నారు. తొలుత ఎంపికైన కార్మికులు ప్రాజెక్టు వ్యయంలో పది శాతం చెల్లిస్తే.. 50 శాతం ప్రభుత్వ రాయితీ, మరో 40 శాతం బ్యాంకు రుణం అందుతుందని ఆశించారు. కానీ దీనిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఈ పథకానికి మార్గదర్శకాలే కీలకంగా మారాయి. ఈ పథకం అమలులోకి వస్తే సిరిసిల్ల నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండుతాయి.

గైడ్‌లైన్స్ సిద్ధమవుతున్నాయి



సిరిసిల్ల బైపాస్‌రోడ్డులో వీవింగ్ పార్క్‌లో షెడ్ల నిర్మాణాలు తుది దశకు చేరాయి. మౌళిక వసతులు పూర్తయ్యాయి. పార్క్‌లో మోడల్ లూమ్స్ నాలుగు బిగించాము. వాటిని ట్రయల్‌రన్ చేశాం. ఈ పథకంలో కార్మికుల ఎంపికకు గైడ్‌లైన్స్ సిద్ధమవుతున్నాయి. వచ్చే నెలలోగా మార్గదర్శకాలు సిద్ధమవుతాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని ప్రారంభిస్తాం.

– వి.అశోక్‌రావు, జౌళిశాఖ, డీడీ

ఇదీ పథకం స్వరూపం

స్థలం	పెద్దూరు, 88.03 ఎకరాలు
నిధులు	రూ.373 కోట్లు
వర్క్‌షెడ్లు	46
పూర్తయినవి	35
షెడ్డు విస్తీర్ణం అడుగులు	23 వేల చదరపు
వార్పిన్‌షెడ్లు	04
తొలి విడత లబ్ధి	1,104
మరమగ్గాలు	4,416
బిగించిన లూమ్స్	04

సిరిసిల్లకు మూడుసార్లు వచ్చిన జమున



సినీనటి జమునతో గడ్డం నర్సయ్య(ఫైల్)

సిరిసిల్లకల్చరల్: వెండితెర సత్యభామగా పేరుగాంచిన సినీనటీ జమునకు సిరిసిల్ల ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉంది. దాదాపు మూడుసార్లు సిరిసిల్ల ప్రాంతానికి వచ్చారు. జమున ఆకస్మిక మృతితో ఈ ప్రాంత అభిమానులు ఒకింత షాక్‌కు గురయ్యారు. జమున 1984 నవంబర్ 14న 'మీకోసం' పక్ష పత్రికను ప్రారంభించిన గడ్డం నర్సయ్య ఆవిష్కరణ కార్యక్రమానికి జమునను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. పత్రిక ఆవిష్కరణోత్సవాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. అనంతరం 1986లో సిరిసిల్లలోని లక్ష్మీ టాకీస్‌లో ప్రదర్శించిన 'శ్రీకృష్ణ తులాభారం' నాటకంలో సత్యభామ పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం తన రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్‌ను వీడి 2000 సంవత్సరంలో బీజేపీలో చేరారు. అదే సంవత్సరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చైర్‌పర్సన్‌గా బరిలో నిలిచిన ఆడెపు రవీందర్ తరఫున ప్రచారం చేశారు. సినీరంగంతోపాటు రాజకీయ రంగంలో పార్లమెంట్ సభ్యురాలిగా తనదైన ముద్ర వేసిన జమున మృతిపై రైతుబంధు జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య తీవ్ర సంతాపం ప్రకటించారు.

'కంటి వెలుగు'లో 3,848 మందికి పరీక్షలు

సిరిసిల్ల: జిల్లాలో కంటివెలుగు–2లో శుక్రవారం 3,848 మందికి కంటి పరీక్షలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 805 మందికి రీడింగ్ అద్దాలను, 467 మందికి పాయింట్ అద్దాలను అందించారు. 234 మంది సిబ్బంది కంటివెలుగు వైద్యపరీక్షల్లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 21,255 మందికి కంటి పరీక్షలు చేశారు.

రాజన్న సన్నిధిలో భక్తులు



వేములవాడ: వేములవాడ రాజన్నను శుక్రవారం 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. అభిషేకాలు, అన్నపూజలు నిర్వహించారు. భక్తుల ద్వారా రూ.15 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాజన్నను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన అవకాశం కల్పించారు. స్వామి ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు సిరిగిరి శ్రీరాములు, ఉపాధ్యాయుల చంద్రశేఖర్ సన్మానించారు.



రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకుంటున్న ఎస్పీ అఖిల్ మహాజన్

అందరికీ చేరువ కావాలి



వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ

సిరిసిల్లక్రైం: ఐక్యతగా ఉంటూ అందరికీ చేరువకావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం తొలిసారిగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యాలయంలోని అన్ని విభాగాల్లో కలియతిరుగుతూ సిబ్బంది విధులను పరిశీలించారు. కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ సిబ్బందితో మాట్లాడుతూ.. ఏదైన సమస్య ఉంటే ఎప్పుడైన తనను కలుసుకోవచ్చన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, అదే విధంగా సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. ఏఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి ఉన్నారు.

పారదర్శకంగా టీచర్ల బదిలీలు, పదోన్నతులు



కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

- ఆన్‌లైన్‌లో సీనియారిటీ జాబితా
- జిల్లాలో తాత్కాలిక మెడికల్ బోర్డులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

సిరిసిల్ల: జిల్లాలో పారదర్శకంగా టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపడతామని కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన, రాష్ట్ర విద్యాశాఖ మౌళిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లో పొరపాట్లు జరగకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. సీనియారిటీ జాబితాను ఆన్‌లైన్‌లో ప్రదర్శిస్తామని, అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. ఉపాధ్యాయుల కోసం తాత్కాలిక మెడికల్ బోర్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. 'మన ఊరు.. మన బడి'లో పనులను వేగంగా పూర్తిచేసి మోడల్‌స్కూళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని చెప్పారు. పనులు పూర్తయిన స్కూళ్లకు ఫర్నిచర్‌ను అందిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌పాల్గొన్నారు.

ప్రతిభ ఫుల్.. ప్రోత్సాహం నిల్

- వాలీబాల్‌లో రాణిస్తున్న యువతులు
- వెంటాడుతున్న ఆర్థిక కష్టాలు
- ఆదుకోని ప్రభుత్వం
- ఆదుకోవాలంటున్న క్రీడాకారులు
- వేములవాడలో కొనసాగుతున్న రాష్ట్ర జట్టు శిక్షణ శిబిరం

వేములవాడ: షాట్ పడితే.. పాయింట్ రావాల్సిందే.. కోర్టులోకి దిగితే ఎదుటి టీమ్ ఏదైనా బలాదూరే.. చలిని సైతం లెక్కచేయకుండా నిత్యం ఉదయమే గ్రౌండ్‌లోకి దిగి ప్రాక్టీస్ మొదలుపెడుతున్నారు యువతులు. నిత్యం కఠినమైన శిక్షణ తీసుకుంటున్న వారంతా గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న వారే. ఆటలంటే అభీష్టంతోనే వచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేక ఆర్థిక కష్టాలు అనుభవిస్తున్నారు. అయినా మైదానంలోకి దిగారంటే చిరుతలు చిన్నబోవాల్సిందే. ఫిబ్రవరి 2న అస్సాంలో జరిగే 71వ సీనియర్ నేషనల్ మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర మహిళా, పురుషుల జట్లు వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్నాయి.

ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

ఆటలే సర్వస్వంగా భావించి నిత్యం శ్రమిస్తూ రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తెస్తున్నారు వాలీబాల్ క్రీడాకారిణులు. అయితే వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైంది. ఫలితంగా ఇతర రాష్ట్రాల్లో జరిగే పోటీల్లో పాల్గొనాలంటే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లలో స్పోర్ట్స్ కోటా కేటాయించాలని క్రీడాకారులు, కోచ్‌లు కోరుతున్నారు.

27 సార్లు నేషనల్స్



వాలీబాల్‌పై మక్కువతో 8వ తరగతి చదువుతున్నప్పుడే ప్రాక్టీస్ మొదలుపెట్టిన. ఇప్పటి వరకు 27 నేషనల్స్ పోటీల్లో పాల్గొన్న. వైజాక్‌లో జరిగిన బీచ్ వాలీబాల్ వరల్డ్ టూర్, ఏషియన్ కాంటినెంటల్ పోటీల్లో పాల్గొని కాంస్యం సాధించి. ప్రస్తుతం నేషనల్ కోచ్ కోసం ఎన్ఐఎస్ పూర్తి చేసిన. అయితే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న. – కాచిరాజు లావణ్య, నల్గొండ



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న వాలీబాల్ సీనియర్ మహిళా జట్టు

ఆరో తరగతి నుంచే ఆడుతున్న..



మాది నిజామాబాద్ జిల్లా బాన్సువాడ. మా తల్లిదండ్రులు గోపాల్–బీజాన్‌లు వ్యవసాయం చేస్తుంటారు. నేను ఆరో తరగతిలోనే వాలీబాల్ ఆడడం మొదలుపెట్టిన. ఇప్పటి వరకు 12 నేషనల్స్ ఆడిన. అయినా ప్రభుత్వం నుంచి సహకారం లేదు. డిగ్రీ పూర్తి చేసుకుని లా కోర్సులో జాయిన్ అయిన.

– కదావతు సుప్రియ, నిజామాబాద్

నాన్న ప్రోత్సాహంతో..



మా నాన్న స్విమ్మింగ్ కోచ్. నాన్న ప్రోత్సాహంతో 7వ తరగతి నుంచే వాలీబాల్ ఆడుతున్న. ఇప్పటి వరకు 17 నేషనల్స్ ఆడిన. ఇప్పుడు ఎంకామ్ సెకండియర్ చదువుతున్న. క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతున్నం.

– సుంకరి మేఘన, హైదరాబాద్

గోల్డ్‌మెడల్ సాధించాం



మేము అంతర్జాతీయస్థాయిలో బీచ్‌వాలీబాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించాం. థాయిలాండ్‌లో 2022 సెప్టెంబర్‌లో జరిగిన బీచ్‌వాలీబాల్‌లోనూ పతకం సాధించాం. పతకాలు సాధించిన ప్రతీసారి శభాష్ అంటున్నారే తప్ప ఆర్థికంగా ఆదుకోవడం లేదు.

– పిట్టల శ్రీకృతి(హైదరాబాద్), ఊతుకూరి ఐశ్వర్య, నల్గొండ

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేయాలి



నేను 1999 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ నేషనల్ వాలీబాల్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కల్పించాలి. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేక చాలా మంది క్రీడల నుంచి ఇతర రంగాల వైపు వెళ్తున్నారు. తిరుచునాపల్లిలో జరిగిన జూనియర్స్ నేషనల్స్‌లో రాష్ట్రం మూడో స్థానంలో నిలిచింది. ప్రభుత్వం ప్రోత్సహిస్తేనే క్రీడలకు మనుగడ ఉంటుంది.

– ప్రవీణలక్ష్మి, సీనియర్ నేషనల్స్ ఉమెన్స్ కోచ్

క్లుప్తంగా

శ్రీరేణుకా ఎల్లమ్మ సిద్ధోగం ఉత్సవాలు



కిష్టంపేటలో గడప వనం ఊరేగింపుతో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్ధోగం ఉత్సవాలు

చందుర్తి: మండలంలోని కిష్టంపేట, బండపల్లి గ్రామాల్లో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవమూర్తుల ను, గడ, పవనంతో గ్రామంలో గీత కార్మికులు శుక్రవారం ఊరేగించారు. ఈసిద్ధోగం ఉత్సవా ల్లో గౌడ సంఘం నాయకులు కొండ లక్ష్మన్‌గౌడ్ కాసారపు గంగాధర్ గౌడ్, బొడిగే కాశీనాథం, వంగ ఎల్లయ్య, బైరగోని శ్రీనివాస్, తాళ్లపల్లి కాశీనాథం, బుర్ర శంకర్‌గౌడ్, బుర్ర శ్రీకాంత్, కాసారపు రాములుగౌడ్, పల్లి రవిగౌడ్, రాము లు , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మద్యంతాగి వాహనా లు నడిపితే చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎస్సై వి.శేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహన తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ చేప ట్టారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహన తనిఖీల్లో ఏఎస్సై బి.కిషన్ రావు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో జోరుగా పేకాట

- పట్టుబడుతున్నా ఆగని పేకాటరాయుళ్లు
- నెల రోజుల్లో 25 మంది అరెస్ట్
- అటవీ ప్రాంతాలు, మానేరువాగు తీరం స్థావరాలు
- వీకెండ్‌లో హైదరాబాద్‌కు వెళ్తున్న వైనం
- వ్యాపారులు, రాజకీయ నాయకులే అధికం



పేకాట స్థావరం వద్ద పట్టుబడిన నగదు, సెల్‌ఫోన్‌లు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాజన్నసిరిసిల్ల జిల్లాలో ని పల్లెల్లో పేకాట జోరుగా సాగుతోంది. పోలీసు లు ఎక్కడికక్కడ దాడులుచేస్తున్నాపేకాట రాయు ళ్లు మాత్రం తగ్గేదే లే.. అన్నట్లుగా వ్యవహరిస్తు న్నారు. అటవీప్రాంతంలోని రహస్య స్థలాలను స్థావరాలుగా చేసుకుని పేకాట ఆడుతున్నారు. ఇటీవల పట్టుబడ్డ సంఘటనలు పరిశీలిస్తే ఒక్కో రోజు లక్షల రూపాయలు చేతులుమారుతున్నట్లు తెలుస్తోంది. పోలీస్ దాడుల్లో పట్టుబడుతున్న వా రిలో అత్యధికులు ఆయా ప్రాంతాల్లోని రాజకీయ ప్రముఖులే. అయినప్పటికీ వారిలో మార్పు రావడం లేదు.

వారాంతాల్లో సరదా కోసం..

సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, ముస్తాబా ద్, గంభీరావుపేట, వేములవాడరూరల్,సిరిసిల్ల రూరల్ మండలాలకు చెందిన ప్రముఖ వ్యాపా రులు, రాజకీయ నాయకులే ఎక్కువగా పేకాట వ్యసనానికి బానిసైనట్లు తెలుస్తోంది. వీకెండ్ వ చ్చిందంటే చాలు సిరిసిల్ల, వేములవాడ పట్టణా ల నుంచి హైదరాబార్‌కు వెళ్లి శని, ఆదివారాలు రెండు రోజులు పేకాటలో మునిగితేలుతున్నారు.

పల్లెలకు పాకిన పేకాట

పేకాట వ్యసనం పట్టణాల నుంచి పల్లెలకు పాకిం ది. పల్లెల్లోని సామన్యులు సైతం పేకాట ఆడుతూ ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిసింది. రాజన్నసిరి సిల్ల జిల్లా వ్యాప్తంగా నెలరోజుల్లో పోలీసులు చేసి న దాడుల్లో 25 మంది పేకాటరాయలను పట్టుకు న్నారు. వారినుంచి రూ.2.50 లక్షల నగదు 15 మొబైల్స్, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

పేకాట.. మద్యంతో రోజంతా ఎంజాయ్

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రహస్య స్థావరాల్లో నే పేకాట జోరుగా సాగుతోంది. ప్రధానంగా గ్రా మశివారులోని అటవీ ప్రాంతాలు, షెడ్ల అడ్డాలు గా చేసుకుని పేకాట ఆడుతున్నారు. ప్రధానంగా పేకాట స్థావరాల వద్దనే మద్యం తాగుతూ ఎం జాయ్ చేస్తున్నారు. పేకాట స్థావరాల వైపు ఎవరై న వచ్చిన సమాచారం తెలుసుకునే కొంత దూ రంలో ఒకరిద్దరిని కాపలా పెడుతున్నారు. ఇలా కాపలా ఉన్న వారికి సైతం రోజుకు రూ.500 చొ ప్పున కూలి ఇస్తున్నారని సమాచారం. ఇలా ఒ క్కో స్థావరానికి నలుగురైదుగురిని కాపలాగా పె ట్టుకుంటున్నారు. సెక్యూరిటీ వ్యవహరించే వారే పేకాట ఆడేవారికి నీళ్లు, మద్యం, ఆహారం, సిగ రెట్లు సరఫరా చేస్తుంటారు. ఈ వ్యవహారం మొత్తం జిల్లాలోని మానేరువాగును ఆనుకుని ఉన్న గ్రామ శివారుల్లో జోరుగా సాగుతోంది.

కఠిన చర్యలు తీసుకుంటాం



ప్రభుత్వ నిషేధిత పేకాటపై కఠిన చర్య లు తీసుకుంటాం. పేకాట ఆడే స్థావ రాలపై నిఘా పెం చాం. గ్రామస్తులు పోలీసులకు సమా చారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. పేకాట నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.

– మొగిలి సిఐ, ఎల్లారెడ్డిపేట

మానేరు వెలస్కో-23 పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఈవో తదితరులు

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో పద్మనగర్‌లోని మానేరు సెంట్రల్ స్కూల్‌లో వెలస్కో- 2023 పేరిట నిర్వహి ంచే 37వ వార్షికోత్సవానికి సంబంధించి వాల్ పోస్ట ర్‌ను శుక్రవారం కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికా రి సీహెచ్ జనార్దన్‌రావు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడేళ్లుగా విద్యార్థులు వార్షికోత్సవాలకు దూరంగా ఉన్నారని ఈ సంవత్సరం అన్ని విద్యాసంస్థలు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానేరు స్కూల్ విద్యా ర్థులు తమ మేధస్సుకు పదునుపెట్టి సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రదర్శనలు చేయడం అభి నందనీయమన్నారు. విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 28, 29 తేదీల్లో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కడారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కరోనా లాంటి వైరస్‌లను భవిష్య త్‌లో ఎలా ఎదుర్కోవాలో తదితరవాటిని ప్రదర్శిం చనున్నట్లు తెలిపారు. 28న జరిగే కార్యక్రమానికి కలెక్టర్ ఆర్వీ కర్ణన్, 29న జరిగే కార్యక్రమానికి శాత వాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సీహెచ్.మ ల్లేశం హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరీయల్ అధికారి అశోక్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, మానేరు బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ గణన చేపట్టాలి



సంతకాలు సేకరిస్తున్న బీఎస్పీ నాయకులు

సిరిసిలఅర్బన్: బీసీల కులగణన చేపట్టాలని బీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని స్థానిక అంబేద్క ర్‌చౌక్‌వద్ద శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మ్యాకల మునీందర్, జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామి మా ట్లాడుతూ.. బీసీ వర్గాలను కేవలం ఓట్లేసే యంత్రా లుగా చూస్తున్నారన్నారు. బీసీ కుల గణన చేపట్టి అందుకనుగుణంగా రిజర్వేషన్ అమలుచేయాలన్నా రు. బహుజనులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు ఏకమై బహుజన రాజ్యస్థాపనకు కృషి చేయాలన్నా రు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి లింగం పల్లి మధుకర్, పటేల్, అన్నల్‌దాస్ బాను, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆగిన లారీని ఢీకొని వృద్ధుడు మృతి

కరీంనగర్‌రూరల్: వృద్ధుడు స్కూటీపై వెళ్తూ ఆగి ఉన్న లారీని వెనకనుంచి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్‌పోలీసుల కథనం ప్రకారం.. కరీం నగర్‌లోని సుభాష్‌నగర్‌కు చెందిన సుంకే భూమ య్య(70) చిన్న కుమారుడు మహేశ్ నెలరోజుల నుంచి చల్మెడ ఆనందరావు క్యాన్సర్ ఆస్పత్రిలో చికి త్స పొందుతున్నాడు. రోజూ భూమయ్య ఆస్పత్రికి వెళ్లి కుమారుడికి ఆహారం ఇచ్చి వస్తున్నాడు. శుక్ర వారం ఉదయం 9.30 గంటలకు ఆస్పత్రి నుంచి స్కూటీపై బయల్దేరిన భూమయ్య బొమ్మకల్ ఫ్లైఓ వర్ వద్ద రోడ్డులో నిలిపిన లారీని వెనుక నుంచి ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య భూల క్ష్మి ఫిర్యాదుతో పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన పద్మ ప్రమా దవశాత్తు ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి ఆస్ప త్రిలో చికిత్సపొందుతూ మృతిచెందింది. రూరల్ పోలీసుల కథనం.. సుల్తానాబాద్‌కు చెందిన ఎనగం టి శంకరయ్య–పద్మ దంపతులు కరీంనగర్‌లోని కమల్ సెలక్షన్స్‌లో పనిచేస్తారు. రోజూ ఉదయం స్కూటీపై ఇద్దరు కరీంనగర్‌కు వచ్చి మళ్లీ సుల్తానా బాద్‌కు రాత్రి వెళ్తారు. ఈ క్రమంలో గురువారం కరీంనగర్‌కు వస్తున్న క్రమంలో బొమ్మకల్ ఫ్లైఓవ ర్ సమీపంలో ప్రమాదవశాత్తు పద్మ స్కూటీ పైనుం చి కిందపడింది. గాయపడిన పద్మను చల్మెడ ఆనం దరావు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేర్పించ గా చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

స్కూల్ ఎదుట నిరసన

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని ఓ స్కూల్ ఎదుట బాధితులు నిరసన చేపట్టారు. శుక్రవారం రాత్రి టౌన్‌షిప్‌లోని స్కూల్ ముందు గోదావరిఖని ఇందిరానగర్‌కు చెందిన పలువురు కరాటే కోచ్ మనోజ్ ఉద్యోగాలు ఇప్పిస్తా మని అనడంతో పాటు స్కూల్‌లో అడ్మిషన్ల కోసం, అప్పుగా మొత్తంగా అతడికి డబ్బులు ఇచ్చామని తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. స్కూల్‌లో మనోజ్ ఉన్నాడనే సమాచారంతో బాధితులు పెట్రోల్ బాటి ల్స్‌తో నిరసన చేపట్టారు. మనోజ్ 100 డయల్‌కు కాల్ చేయడంతో పోలీసులు అతడిని స్టేషన్‌కు తీసు కురాగా ఇరు వర్గాలు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తిరిగి బాధితులు స్కూల్‌లో పెట్రోల్ బాటిల్స్‌ను పట్టుకుని నిరసన చేపట్టారు. ఎన్టీపీసీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

సెప్టిక్‌ట్యాంకు క్లీనింగ్ వాహనాలు నమోదు చేసుకోవాలి

- రిజిస్ట్రేషన్ చేయకుంటే సీజ్ చేస్తాం
- జిల్లా పంచాయతీ అధికారి రవీందర్



రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి

సిరిసిల్ల: రాజన్నసిరిసిల్ల జిల్లాలో సెప్టిక్‌ట్యాంకు లను క్లీ నింగ్ చేసే వాహనదారులు జిల్లా పం చాయతీ ఆఫీస్‌లో నమోదు (రిజిస్ట్రేషన్) చేయించు కోవాలని డీపీవో ఎ.రవీందర్ శుక్రవారం తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు చేపడుతు న్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేముల వాడ పట్టణాలు, గ్రామీణ ప్రాంతా ల్లోని సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ చేసే వాహనాల యజ మానులు విధిగా తమ వాహ నాలను డీపీవో ఆఫీస్‌లో జనవరి 30లోగా నమోదు చేయాలన్నారు. నమోదు చే యించు కోకుండా తిరిగే వాహనాలను ఫిబ్ర వరి 1వ తేదీ తరు వాత సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే వాహనాలు తొల గించిన మలాన్ని బహిరంగ ప్రదేశాల్లో వదలడంతో పారిశుధ్య సమస్యలు ఎదురవుతున్నాయని రవీం దర్ వివరించారు. ఈ స మస్య పరిష్కారానికి సిరిసి ల్ల మున్సిపల్ పరిధిలో ట్రీట్‌మెంట్ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ప్లాంటులో సెప్టిక్‌ట్యాంకు మలాన్ని ఒక క్రమపద్ధతిలో ఎరువు గా మార్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మున్సిపల్ ప్లాంటుతో ఒప్పందం పూర్తయినట్లు తెలిపా రు. జిల్లాలోని సెప్టిక్ ట్యాంకుల వాహన దారులు విధి గా తమ వాహనాల వివరాలను జిల్లా పంచాయతీ ఆఫీ స్‌లో నమోదుచేయించుకోవాలని సూచించారు. ము న్సిపాలిటీల్లో నమోదు చేయించు కున్న వారు కూడా డీపీవో ఆఫీస్‌లో నమోదుచేయా లని రవీందర్ స్పష్టం చేశారు.

సమాచారమడిగితే చంపుతారా..?

- ఆర్టీఐ అడిగిన వ్యక్తికి అధికార పార్టీ నాయకుడి బెదిరింపులు
- కాంగ్రెస్ నాయకుల ఖండన
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



పార్టీ ఆఫీస్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట: పంచాయతీలో జరిగిన అవినీతి జరిగిన అక్రమాలపై ప్రశ్నించిన వ్యక్తిని చంపుతామని బెదిరిం చడం సరికాదని కాంగ్రెస్ మండల కమిటీ ఖండించింది. శుక్రవారం కోనరావుపేట పార్టీ కార్యాలయంలో సమా వేశం నిర్వహించి మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా మాట్లాడారు. కొండాపూర్ జీపీ కార్యాలయంలో రూ. 25లక్షల అవినీతిపై రత్నాకర్ ఆర్టీఐ ద్వారా రికార్డులను పరిశీలించగా గుర్తించారన్నారు. దీంతో సర్పంచ్, కార్య దర్శి చెక్‌పవర్‌ను ఎంపీవోకు అటాచ్ చేస్తూ జిల్లా అధి కారులు ఉత్తర్వులు జారీచేశారన్నారు. ఈక్రమంలో ఆగ్ర హానికి గురైన సర్పంచ్ దేవయ్య రత్నాకర్‌ను గ్రామపం చాయతీ వద్దకు పిలిపించి బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఈ విషయమై కోనరావుపేట పోలీస్‌స్టేష న్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ మల్యాల దేవయ్యపై ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, చందనగిరి గోపాల్, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, పెంతల శ్రీనివాస్, సదానం దం, దర్ర రవి, లింభయ్య తదితరులు ఉన్నారు.

కొండాపూర్ సర్పంచ్‌పై ఫిర్యాదు

కోనరావుపేట(వేములవాడ): సమాచారహక్కు చట్టంపై అడిగిన వ్యక్తిని చంపుతామని బెదిరించిన సంఘటనలో కోనరావుపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, కొండా పూర్ సర్పంచ్ మల్యాల దేవయ్య పై శుక్రవారం ఫిర్యాదు వచ్చినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. వివరాలు బాధి తుడు నేవూరి రత్నాకర్ కథనం ప్రకారం. కొండాపూర్ పంచాయతీలో జరిగిన అవినీతిపై జిల్లా అధికారులకు ఫిర్యా దు చేశాడు. విచారణ చేపట్టిన అధికారులు సర్పం చ్, కార్యదర్శి చెక్‌పవర్‌ను ఎంపీవోకు అటాచ్ చేశారు. దీంతో సర్పంచ్ దేవయ్య కోపోద్రిక్తుడై ర త్నాకర్‌ను పిలిపించి అవినీతిని నిరూపించాలని, లేకుంటే ఊరి నుం చి బహిష్కరిస్తామని హెచ్చరించారు. దేవయ్యతోపాటు అతని కుమారులు, మరి కొంతమంది చంపుతామని బెదిరిస్తున్నారని రత్నాకర్ ఫిర్యాదు చేశారు. సర్పంచ్, అతని కుమారులు, మరో 10 మందితో తనకు ప్రాణభయం ఉందన్న ఫిర్యాదుపై విచారణ చేపడుతు న్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజలకు చేరువగా సేవలు

- ప్రతీ సోమవారం ప్రజాదివస్
- ప్రజలతో ముఖాముఖి
- పేదలకు ఆర్థికసాయం
- దాదాపు ఐదేళ్లు పనితీరు
- బదిలీపై వెళ్లిన ఎస్పీ రాహుల్‌హెగ్డే



రిబ్బన్ కట్‌చేస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే (ఫైల్)



స్టడీమెటీరియల్స్ అందిస్తున్న ఎస్పీ (ఫైల్)

సిరిసిల్లక్రైం: ఒక అధికారి రెండేళ్లు పనిచేయడమే కష్టం అనుకుంటున్న నేటి తరుణంలో పోలీసుశా ఖలో దాదాపు ఐదేళ్లపాటు జిల్లా పోలీసు బాస్‌గా విధుల నిర్వహించిన రాహుల్‌హెగ్డే తనదైన మార్క్ వేసుకున్నారు. 2018 మార్చి 12న విధుల్లో చేరి ఈనెల 26న హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా బదిలీపై వెళ్లారు. ఐదేళ్ల ప్రజలకు సత్వర సేవలందించేందు కు రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ప్రతీ సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్య ల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశా లు జారీచేశారు. వీటిలో చాలావరకు సమస్యలు ప రిష్కారమైనట్లు జిల్లాలో పేరుంది. ఏదైనా ఫిర్యాదు ఉండి స్టేషన్‌కు వెళ్లేందుకు భయపడే ఫిర్యాదుదారు లను పోలీసులంటే ప్రజల కోసం పనిచేసే ఉద్యోగి అని బాధితులు నేరుగా ప్రజాదివస్‌కు నిర్భయంగా వచ్చి తమ సమస్యలు తెలపాలని బహిరంగ ప్రకట నలు జారీచేసిన అధికారిగా పేరు సంపాదించారు.

ప్రజలతో ముఖాముఖీ..

ప్రజలకు, పోలీసులకు సత్సంబంధాలు, జవాబుదా రీతనంగా ఉండాలన్న నేపథ్యంలో జిల్లాలోని పోలీ సు అధికారులందరినీ ఒకే వేదికగా ఏర్పాటు చేసిన బాధితుల సమస్యలను వారి ముందు తెలిపేందుకు ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన పోలీ సు అధికారిగా పేరుగడించారు. ఖాకీ చొక్కా ఉద్యో గం అంటేనే కఠినంగా వ్యవరిస్తారన్న విధానాలను మార్చే పనులు చేసి పేదలకు బాసటగా నిలిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రుద్రంగి మండలం లోని చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయిన నేప థ్యంలో వారికి ఇళ్లు నిర్మించి గృహప్రవేశం చేయించి న తీరు రాష్ట్ర పోలీసుశాఖ ఒకసారి జిల్లావైపు చూసే లా చేసింది.

నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరం..

జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగాల వైపు అడు గులు వేయాలని వారికి పోలీసు కొలవుల కోసం దాదాపు 65 రోజులు ఉచిత శిక్షణ అందించేందుకు అన్ని ఏర్పాట్లుచేసి వారికి స్టడీమెటీరియల్స్, భోజన వసతీ సదుపాయాలు కల్పించి ఉద్యోగార్థులకు చే రువయ్యారు. ప్రజలతో మమేకమయ్యేందుకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పోలీసుశాఖ పటిష్టం గా తీసుకుని క్రీడలను నిర్వహించారు. జిల్లాలోని ప లు పోలీస్‌స్టేషన్లను జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్ కార్యా లయాన్ని మోడల్ పోలీస్‌స్టేషన్లుగా మార్చారు. అన్నిహంగులతో నిర్మించేలా పర్యవేక్షించారు. ప్రస్తు త కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్న తరుణంలో ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా ఎస్పీ రాహుల్‌హెగ్డే హైదరాబాద్‌లోని ట్రాఫిక్ విభా గానికి డీసీపీగా బదిలీపై వెళ్లారు. జిల్లా పోలీస్ కార్యాలయ భవనం ప్రారంభం జరిగితే తాను చా లా సంతోషంగా ఉండేవాడినని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. శుక్రవారం రాహుల్‌హెగ్డే పుట్టినరో జు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, అదేక్రమంలో నూతన ఎస్పీగా విధు ల్లో చేరిన అఖిల్‌మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలవడంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం కనిపించింది.

రాహుల్‌హెగ్డేకు వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న రాహుల్‌హెగ్డేకు పరేడ్‌లో గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

సిరిసిల్లక్రైం: సుదీర్ఘకాలం పాటు జిల్లాలో ఎస్పీగా విధు లు నిర్వహించి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న రాహు ల్‌హెగ్డేకు జిల్లా పోలీసులు గౌరవంగా వీడ్కోలు పలికా రు. తంగళ్లపల్లిలో పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం పరేడ్ నిర్వహించి నూతన ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆధ్వ ర్యంలో గౌరవ వందనం నిర్వహించారు. ప్రజాశాంతి, శాంతిభద్రతల పరిరక్షణకు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన అందరికీ రాహుల్‌హెగ్డే కృతజ్ఞతలు తెలిపారు బదిలీపై వెళ్తున్న రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ ప్రజాశాం తి కోసం రాజీపడకుండా తనతోపాటు అంకితభావంతో పనిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లు పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని సమర్థంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనం దంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవ లందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రానున్న రోజుల్లో ప్రజలకు ఉత్తమ సేవలం దించాలని సూచించారు. జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో వ్యాపారి మృతి

వేములవాడఅర్బన్: పట్టణానికి చెందిన వస్త్రవ్యాపారి ఆడెపు గంగాధర్(45) ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై శుక్రవారం మృతిచెందాడు. తన షాపు లోని బోర్డును మార్చే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌తీగ లు తగిలి అక్కడికక్కడే కుప్పకూలాడు. హుటాహుటిన స్థానికంగా ఉన్న ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్ప టికే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు 20ఏళ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్నాడు. గంగాధర్ మృతి పై వ్యాపారులు వేముల శ్రీనివాస్, కొమ్ము నటరాజ్, వే ముల విష్ణు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ సంతాపం తెలిపా రు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.


అక్రమ నిర్మాణాలు తొలగించండి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపే టలో నిబంధనలకు విరుద్ధంగా మురికికాలువను ఆక్రమించి గోడ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ పలువురు గ్రామ స్తులు జిల్లా పంచాయతీ అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డి పేటలోని రెండో బైపాస్ రోడ్డులో ఓ కుల సంఘానికి చెందిన వ్యక్తులు మురికికాలువ పై నుంచి అక్రమంగా గోడను నిర్మిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగిం చాలని కోరారు.

కిరణ్‌కుమార్‌కు 'రావుల' పురస్కారం

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యాసకర్త చిటికెన కిరణ్‌కుమా ర్‌కు హైదరాబాద్ సాహితీ బృందావన విహార వేదిక రావుల వెంకటనర్సయ్య స్మారక పురస్కారానికి ఎంపిక చేసింది. కిరణ్ వ్యాససంపుటి 'చైతన్యస్ఫూర్తి'ని పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొంది. త్వరలోనే అవార్డు అందజే యనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు నెల్లుట్ల సునీత లేఖ పంపారు.


పురపాలన పగ్గాలకు మూడేళ్లు



పాలకవర్గాన్ని అభినందిస్తున్న కొండూరి రవీందర్‌రావు, టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పురపాలక పాలకవర్గం ఏర్పా టై మూడేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాలకవర్గాన్ని టిస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టీఎస్‌పీ టీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ అభినందించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పాలకవర్గం కృషితో సిరిసి ల్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకె ళ్తున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సిరి సిల్ల మున్సిపాల్టీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా మన్నారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్‌చై ర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి..



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

మల్యాల: మండలంలోని ముత్యంపేట కొండగ ట్టులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై మంద చిరంజీవి తెలిపారు. కొండగట్టు వద్ద గుర్తు తెలియని వ్యక్తిని టాటాఏస్ వాహనం ఢీకొన్న ఘట నలో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి వయసు సుమారు 40–45 ఏళ్లు ఉంటాయని, ఎవ రైనా గుర్తుపడితే మల్యాల ఎస్సై చిరంజీవి 94407 95284, , మల్యాల సీఐ రమణమూర్తి 9440619333 నం బర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.